వంతెన నిర్మాణం ఎప్పటికో ?

- మీరాపూర్ – కొమరబండ గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకం
- ఇబ్బందుల్లో వాహనదారులు


మీరాపూర్ వాగు ఉధృతికి కోతకు గురైన రోడ్డు (ఫైల్)

షాబాద్: మండలంలోని మీరాపూర్, నరెడ్లగూడ, కొమరబండ, రేగడిదోస్వాడ, గ్రామాల మధ్య వంతెనల నిర్మాణలు కలగానే మిగిలిపోతున్నాయి. వర్షాకాలంలో ఈ ఐదు గ్రామాల మధ్య ఉన్న కొమరబండ, మీరాపూర్, రేగడిదోస్వాడ, నరెడ్లగూడ వాగులు పొంగిపోర్లుతాయి. దీంతో కొమరబండ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, నరెడ్లగూడ, మీరాపూర్, చర్లగూడ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పతుంది.

పట్టించుకోని అధికారులు

కొమరబండ, మీరాపూర్, చర్లగూడ, నరెడ్లగూడ, రేగడిదోస్వాడ వాగులపై వంతెనలు లేకపోవడంతో వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు, విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం షాబాద్ మండల కేంద్రానికి వెళ్లాలంటే 10కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో వాహనదారులకు అదనపు భారం పడుతుంటమే కాకుండా సమయం వృథా అవుతోంది. కాగా ఐదు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేపట్టాలని గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, అధికారులు చొరవ చూపి వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చొరవ తీసుకొని వంతెన నిర్మాణానికి రూ. 10 కోట్లు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో వచ్చి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి ఆ తర్వాత పట్టించుకోకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలి

ప్రజా అవసరాల దృష్ట్యా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వం వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలి. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి తరువాత ఇటువైపు రావడం లేదు. ఎమ్మెల్యే యాద య్య, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి చొరవ తీసుకొని వంతెన నిర్మాణం చేపట్టాలి.

– చెన్నబాయి, మీరాపూర్, షాబాద్

వంతెనతో సమస్య పరిష్కారం



ఐదు గ్రామాల మధ్య ఉన్న వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలి. వర్షాకాలంలో వాగులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పను లు ప్రారంభించాలి. సకాలంలో పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలు తీర్చాలి.

– ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్, ఎల్గొండగూడ

రేపు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ


ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న సంఘం నాయకులు

చేవెళ్ల: మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. శనివారం చేవెళ్లలోని కుల సంఘాల, యువజన సంఘాల నాయకులకు విగ్రహావిష్కరణ, సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.. ప్రాణాలు అర్పించిన అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. ఆయన అందరికి ఆదర్శమని అన్నారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం పక్కనే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం కేజీఆర్ గార్డెన్‌లో బహిరంగ సభ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేశ్, ఈ మల్లేశ్, రాములు, సాయినాథ్, కే మల్లేశ్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయండి


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు

కొత్తూరు: మండలానికి చెందిన ఇన్ముల్‌నర్వ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీవాసులు అధికారులను మొర పెట్టుకుంటున్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేక పోవడంతో మూగ జీవాలు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

క్లుప్తంగా

రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయం

పార్టీ తమిళనాడు మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి


జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో ఇంటింట ప్రచారం చేస్తున్న భువనేశ్వరి తదితరులు

కొందుర్గు: తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ తమిళనాడు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి అన్నారు. మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలం తూంపల్లి, ఎదిర గ్రామాల్లో శనివారం బీజేపీ నాయకుల ఇంటింట ప్రచారానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ 9 ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు వివరించారు. సొమ్ము కేంద్రానికి సోకు తెలంగాణది అన్నట్లు ఉందన్నారు. బీఆర్‌ఎస్ నియంత పాలనను గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయని ఆమె పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుర్మయ్య, నాయకులు సురేష్, నర్సింలు, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభను సక్సెస్ చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న రాజు

కొందుర్గు: ఖమ్మంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న జనగర్జన సభను విజయవంతం చేద్దామని ఆ పార్టీ జిల్లేడ్ చౌదరిగూడ మండల అధ్యక్షుడు కే రాజు పిలుపునిచ్చారు. శనివారం చౌదరిగూడలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్తా శక్తివంచలేకుండా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జనగర్జన సభకు వేలాదిగా తరలి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుండెలు అదిరేలా సమాధానం ఇవ్వాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు వెంకట్‌రాములు, రవికుమార్, అజ్జుబాయ్, సలీం, ఖలీల్, మల్లేష్, గిరిధర్, మోహన్, బల్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే


మాట్లాడుతున్న చంద్రశేఖర్

షాబాద్: రాష్ట్రంలో త్వరలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. శనివారం పట్టణంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదివారం ఖమ్మంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ


పల్లకీ సేవలో భక్తులు

షాద్‌నగర్ రూరల్: పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి పల్లకి మోస్తూ భక్తి పాటలు, ఆటలతో ఊరేగింపు సాగింది. అనంతరం ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన పాపయ్యగారి శేఖర్‌రెడ్డి, అరుణమ్మ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ లతాశ్రీ, వసంతరావు, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్, రఘుగౌడ్, రమేష్, లక్ష్మయ్య, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, అర్చకులు రఘుపతిరావు, కృష్ణ, సునీల్ పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులపై చర్యలు తీసుకోవాలి

షాద్‌నగర్ రూరల్: దేశంలో స్వేచ్ఛను హరిస్తున్న మతోన్మాద శక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టు తులసి చందుకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి ముఖ్యకూడలి వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న తులసిచందుపై బెదిరింపులకు పాల్పడడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటప్ప, రాజు, వెంకటరమణ, తిరుమలయ్య, వెంకటయ్య, శివారెడ్డి, నర్సింలుగౌడ్, అర్జునప్ప, సుధాకర్‌రెడ్డి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశానికి గుర్తింపు

బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెరియార్ స్వామి


సమావేశంలో మాట్లాడుతున్న పెరియార్ స్వామి

షాద్‌నగర్: ప్రధాని మోదీ పాలనలో దేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెరియార్ స్వామి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో బూత్ కమిటీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ స్వామి మాట్లాడుతూ.. మోదీ పాలనలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందన్నారు. దేశాభివృద్ధికి పాటు పడుతూనే భద్రత విషయంలో రాజీ పడడం లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. గడిచిన బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. మహిళల ఆత్మగౌరవం కోసం స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించారని తెలిపారు. ఉజ్వల పథకం ద్వారా ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా, నాయకులు డీ వెంకటేష్, ఏ వెంకటేష్, సురేష్, భరత్‌కుమార్, పాండురంగారెడ్డి, మహేష్, బాబు, నర్సింహులు, శేఖర్, ప్రశాంత్, వెంకటేష్, ఉదయ్, రాఘవేందర్, శివకుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి


కమ్మెట గ్రామంలో ఇంటింట ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు వర్రీ తులసీరామ్ విజయ్‌కుమార్ అన్నారు. చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో శనివారం గడపగడపకు బీజేపీ అనే కార్యక్రమంలో ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాని మోదీ పాలన ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గ్రామాల్లో కనిపిస్తున్న అభివృద్ధి అంతా కేంద్రం ప్రభుత్వంతోనే జరుగుతోందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల విస్తరక్ ఇన్‌చార్జ్ లక్షదీప్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, కమ్మెట బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శౌధర్‌గౌడ్, మహేందర్, చంద్రమౌళిగౌడ్, బి.ప్రవీణ్, మహేందర్, నర్సింగాచారి, శివకుమార్, మల్లేశ్, శంకర్‌చారి, మన్మోహన్, ప్రశాంత్, రాజుగౌడ్, అరుణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి రోడ్డు గోవిందా..!

1.8 కిలోమీటర్లు.. వంద గుంతలు

- అధ్వానంగా చిలుకూరు బాలాజీ ఆలయ రహదారి
- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- భక్తులకు తప్పని ఇబ్బందులు


గుంతలమయంగా మారిన చిలుకూరు బాలాజీ ఆలయ రోడ్డు

మొయినాబాద్: దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని చందంగా మారింది చిలుకూరు బాలాజీ ఆలయ రోడ్డు పరిస్థితి. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ఇంకా మొదలు కాక పోవడంతో బాలాజీ భక్తులకు తిప్పలు తప్పడం లేదు. 1.8 కిలోమీటర్ల దూరంలో వందకు పైగా గుంతలు పడడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరం నుంచి బాలాజీ టెంపుల్ కమాన్ వరకు వేగంగా వచ్చే వాహనాలకు అక్కడి నుంచి ఆలయం వరకు బ్రేక్ పడుతుంది. రోడ్డుపై అడుగుకో గుంత ఏర్పడటంతో మూడు నిమిషాల్లో వెళ్లాల్సిన దూరానికి ముప్పై నిమిషాలు పడుతోంది. మొయినాబాద్ మండలంలో ఉన్న చిలుకూరు బాలాజీ దేవాలయం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచింది. హైదరాబాద్ నగరంతోపాటు దూర ప్రాంతాల నుంచి సైతం నిత్యం వేల సంఖ్యలో భక్తులు చిలుకూరుకు వచ్చి బాలాజీని దర్శించుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు అధికంగా కార్లు, ద్విచక్ర వాహనాలపై వస్తుంటారు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. గుంతల కారణంగా వాహనాలు చెడిపోతున్నాయని వాటి యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలుకూరు బాలాజీ ఆలయ రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసింది. ఇందులో హెచ్‌ఎండీఏ నిధులు రూ.60 లక్షలు, ఎంపీ లాడ్స్ రూ.40 లక్షలు ఉన్నాయి. హెచ్‌ఎండీఏ నిధులు నాలుగు నెలల క్రితం మంజూరు కాగా ఎంపీ నిధులు రెండు నెలల క్రితం మంజూరయ్యాయి. దీంతో రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య శంకుస్థాపన చేశారు. పునాది రాయి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు మొదలు కాలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మరింత పెద్దవి అవుతున్నాయి.

చిత్తశుద్ధిలేదు



ఆలయం రోడ్డు అధ్వానంగా మారినా బాగు చేయాలన్న ఆలోచన ఎవ్వరికీ రావడం లేదు. రెండేళ్లుగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది క్రితం సొంత డబ్బులు ఖర్చుచేసి మొరం పోయించాం. మళ్లీ గుంతలు పడ్డాయి. సమస్యను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు చేయించారు. కానీ అధికారులు పనులు మాత్రం మొదలు పెట్టడం లేదు.

– రంగరాజన్, చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు

టెండర్ ప్రక్రియ సాగుతోంది



ఆలయ రోడ్డు అభివృద్ధికి హెచ్‌ఎండీఏ, ఎంపీ నిధుల నుంచి రూ. కోటి మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ సాగుతోంది. వారం రోజుల్లో పూర్తి కావచ్చు. ఆ వెంటనే పనులు మొదలయ్యేలా చూస్తాం.

– రమ్య, పంచాయతీ రాజ్ ఏఈ, మొయినాబాద్

అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి


ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

షాద్‌నగర్: నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంఈఓ శంకర్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రూప్ -4 పరీక్షలు ప్రశాంతం

టీఎస్‌పీఎస్సీ శనివారం నిర్వహించిన గ్రూప్ – 4 పరీక్షలు చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ముగిసాయి. అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. వారిని కేంద్రం నిర్వాహకులు క్షుణ్ణంగా పరిశీలించి అనుమతించారు. కొన్ని చోట్ల అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మరి కొందరు ఆలస్యంగా రావడంతో పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు.

– సాక్షి, నెట్‌వర్క్


కొత్తూరు: అభ్యర్థులకు నిబంధనలు తెలియజేస్తున్న కేంద్రం ఇన్‌చార్జ్ భాగ్యమ్మ


శంకర్‌పల్లి: తండ్రితో కలసి పరీక్ష కేంద్రానికి వస్తున్న యువతి


చేవెళ్లలోని పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న అభ్యర్థులు


మొయినాబాద్ రూరల్: హాల్‌టికెట్ పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ డీఎస్పీ శంకర్


మొయినాబాద్: తల్లి పరీక్ష రాయడానికి వెళ్లడంతో పాపను ఆడిస్తున్న తండ్రి


చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అభ్యర్థులను చెక్ చేసి పంపుతున్న సిబ్బంది


షాద్‌నగర్: రాఘూర్ పాఠశాలలో అభ్యర్థుల హాల్‌టికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

చురుగ్గా పంచాయతీ భవన నిర్మాణం


హిమాయత్‌నగర్‌లో జీపీ భవన నిర్మాణ పనులు

మొయినాబాద్ రూరల్: గ్రామ పరిపాలనకు పంచాయతీ కార్యాలయాలు ఎంతో అవసరమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల అన్నారు. శనివారం మండలంలోని హిమాయత్‌నగర్‌లో నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. త్వరలో నూతన భవనం పూర్తి కానుందన్నారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఈశ్వర్ కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, నాయకులు శేఖర్‌గౌడ్, పెంటయ్య, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

విరాళం అందజేత

షాద్‌నగర్ నడికూడ రామయ్య కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భూలక్ష్మమ్మ ఆలయం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ యాదవ్, సత్యనారాయణ, ఆంజనేయులు, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

షాద్‌నగర్ రూరల్: అనాథలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మహాజన సోషలిస్టు పార్టీ తాలూకా అధ్యక్షుడు అనంతయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అనాథల ఆరిగోస దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనాథలను పట్టించుకునే నాథుడే లేరన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, బాల్‌రాజ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

షాబాద్: ప్రపంచాన్ని వణికిస్తున్న వైరస్‌ల నుంచి ప్రజలను రక్షించేందుకు వైద్య సిబ్బంది సేవ లు వెలకట్టలేనివని షాబాద్ ప్రథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్ కొనియాడారు. శనివా రం షాబాద్‌లో జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ శ్రీనివాస్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి వైరస్‌లకు భయపడకుండా ప్రా ణాలకు తెగించి వైద్యాన్ని అందించిన సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు.